## హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ తరువాయి)

మంత్రికాగానే స్వంత జిల్లా పర్యటనలు సాగించే సాంప్రదాయంపెంచే రాజాగారి రాజధాని సందర్శన సాగిపోయింది.

సిద్ధాంతాలను ప్రవచించడంలో రాజా గారు ఎన్నటికీ సిపోరని ఆనాటి సాయంత్రం గాంధీభవన్‌లో జరిగిన సన్మానసభలో ఆయన ప్రసంగం స్థిరీకరించింది. వ్రదేశ్ కాంగ్రెసులో సమైక్యత అని సూచించడం వరిపాటేకదా! ప్రధాని నాయకత్వంలో "పదవీ రాజకీయాలకు తావులేద"ని చేసిన హెచ్చరిక సమయోచితమయినది. "మన రాష్ట్రం నేడు రాజకీయ సుస్థిరతతో నిలబడింది. కాంగ్రెసువాదులలో అసంతృప్తి వుంటే దాన్ని తుడిచెయ్యడానికి మనమంతా ముఖ్యమంత్రికి అండగా నిలవడి శక్తి నందించాలి" అని సలహా. గాలి ఎటు వీస్తున్నది తెలుస్తూనేవుంది.

ప్రత్యేకంగా ఢిల్లీనుండి యీ సన్మాన సభలో పాల్గొనడానికి వచ్చారు కేంద్ర మంత్రి కొత్తరఘురామయ్య. అంటే ఆయన కొత్త మిత్రులలో రాజాగారు అంతటి ఆప్తులు అన్నమాట. లోకసభ సమావేశాలు జరుగుతున్నా తీరుబడిచూచుకొని వచ్చారంటే రాజాగారి దాక్ష్యంమీద అంత నమ్మకం కుదిరిందన్నమాట.

అరమరికలు లేకుండా మాట్లాడతారు రఘురామయ్య. ఇదివరకు గాంధీభవన్ వేదికనుండే వెంగళరావును సూర్యుడని వ్రస్తుతించారు. ఈసారి రాజాగారిని దూర దృష్టికల రాజకీయవేత్తగా తెగపొగిడేశారు. ఈ సందర్భంలో ఒక మంచి రాజకీయ చిట్కాను వదిలారు.

రాజాగారికి ఈపదవి చిరకాలం వుంటుందని జోస్యం చెవుతూ, రఘురామయ్య ఇట్లా అన్నారు: 'శ్రీ రాజాగారికి (ఆ పదవిలో) అంతకుముందున్నవారికీ ఒక తేడా వుంది. ఈ వేదికపైన ఎందరికో సన్మానాలు జరిగాయి. కాని వాటికి నన్ను పిలవలేదు. కనుక వారికి ఆ పదవులు నిలవలేదు. మరి శ్రీ రాజాగారిసన్మానానికి నన్ను పిలిచారు. కనుక క్రొత్తగా ఆయనకువచ్చిన పదవి చిరకాలం ఉంటుంది.' అంటే ఆయన ఒక రాజకీయ విఘ్నేశ్వరుడు; విఘ్నాలు లేకుండా ఆయనకు సత్కారాలు అవసరం అన్నమాట. దానితో ఒక సలహా ఇచ్చారు కూడా! 'తాను ఎ. ఐ. సి. సి. అధ్యక్షునిగా కూడా అయిపోతాననే ప్రచారం చేసుకుంటే ఆయనకు దొరికింది కాస్తా పోతుంది, కొంప మునుగుతుంది' అని వార్నింగు పారేశారు. అన్యాపదేశంగా యీ వ్యాఖ్యలన్నీ పి. వి. మీదనేకదా!

ముఖ్యమంత్రిమాత్రం చాలా తూకంగా మాట్లాడారు. కాంగ్రెసు వాదులకు పదవిలో ఎవరున్నారనేది ముఖ్యం కాకుండా రాష్ట్ర శ్రేయస్సు ముఖ్యం కావాలన్నారు. తమిళనాడును చూచి మనం ఇది నేర్చుకోవాలన్నది నిజం.

ఇంతకూ కబుర్లు రాయళ్ళ గుసగుసలు అంతరార్థమేమైనా అ. భా. కా. కార్యదర్శిగా వి. బి. రాజా నియామకం ముఖ్యమంత్రి వర్గానికి బలం; అసమ్మతీయులకు గొడ్డలిపెట్టు అని గాంధీభవన సన్మానసభ నిరూపించింది..

— —

తిరుపతి ప్రి. డి. ము. కోర్టులో

ఇ. ఏ. 239/74 ఓ. ఎస్. 97/73

డిక్రీదార్: మోడిపల్లి విమలమ్మ–

–పిటీషనరు (డిక్రీదారురాలు)

అండ్: 1) పి. జానకిరామయ్య,

2) పి. శ్రీనివాసరావు

–రెస్పాండెంట్లు (తీర్పుఋణస్థులు)

— ఏలము నోటీసు —

ఇందుమూలముగ యావన్మందికితెలియ చేయడమేమనగా క్రింది షెడ్యూలులో నమోదు పరచబడిన ప్రతివాదుల యొక్క స్థిరాస్థిని పైగనిన కోర్టువారు 10-3-76 తేదిన పైగనిన కోర్టువద్ద ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 5 గంటలలోగా ఏలమువేయుదురు. కావలసినవారు వచ్చి ఏలములో పాల్గొనవచ్చును.

డిక్రీదారుని మతింపు : రూ 1600–00 కోర్టువారి మతింపు ఏలమువేయు కాలమున నిర్ణయింపబడును.

— షెడ్యూలు —

చిత్తూరు డి॥ తిరుపతి సబ్ డి॥ చంద్రగిరి తాలూకా, తిరుపతి టవున్, భవానీనగరులో సర్వేనెం419 డోర్‌నెం18-1-665 ప్రతివాదియైన జానకిరామయ్య స్వంతయింటికి చెక్కుబంది వివరం–

[తూ] మాణిక్యంశెట్టి యిల్లు, [ద] శ్రీనివాసులుపిడి ఎక్స్‌టెన్‌షన్‌రోడ్డు [ప] పాతపేట సీతారామయ్యగారి యిల్లు, [ఉ] ఖాళీస్థలము. ఈమధ్యయున్న Terraced మిద్దెయిల్లు తలుపులు, ద్వారబంధనములు, గవాక్షుల వగైరా. ఇంటికిముందర వేసిన సిమెంటుపీటు వరండా, పెరటిశత్తు వేసిన మంగళూరుపెంకుల టాపుకొనసా ఇందుకుచేరిన ఖాళీజాగా.

— టి. మోహనరంగం,

డిక్రీదారురాల తరఫు అడ్వకేటు

## పంచాంగం

### నిర్దుష్ట ముహూర్తం

12-2-1976తేది ఉదయం 8-07 గం. మొదలు 9-44 గంటలలోగా గృహారంభ గృహప్రవేశ దేవాలయారంభ దేవతా ప్రతిష్ఠలకు గ్రాహ్యము.

### ఫిబ్రవరి తిథులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 7 | శని | సప్తమి | రా. | 11-12 | గం వ. |
| 8 | ఆది | అష్టమి | రా. | 12-04 | ,, |
| 9 | సోమ | నవమి | రా. | 1-55 | ,, |
| 10 | మంగళ | దశమి | రా. | 2-34 | ,, |
| 11 | బుధ | ఏకాదశి | రా. | 2-41 | ,, |
| 12 | గురు | ద్వాదశి | రా. | 2-16 | ,, |
| 13 | శుక్ర | త్రయోదశి | రా. | 1-23 | ,, |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

— —

## సవరణ

తే 9-1-76 ది జమీన్‌రైతు 8వ పేజి 1వ కాలంలో శ్రీ మాధవపెద్ది దిన రాధాకృష్ణమూర్తిగారి కోర్టుప్రకటనలో ఎ. ఎస్. 209/69 అని అచ్చు పొరపాటుజరిగింది. దానికిబదులు ఓ. ఎస్. నెం 209/69 గా చదువుకోవలెను.

—మేనేజరు, జ. రై


జనవరి 31 వ తేదిన జరిపిన

ఫ్రీ గిఫ్టు కూపన్ల "డ్రా" లో గెలుపొందిన నెంబర్లు

1 వ బహుమతి : పెద్ద డైనింగ్ టేబిల్. నెం. 45

2 వ బహుమతి : "S" మోడల్ చేర్. నెం 2983

3 వ బహుమతి : ఫోల్డింగ్ చేర్. నెం. 1830

మాడరన్ స్టోర్సు | ట్రంకురోడ్డు : నెల్లూరు


## నెల్లూరుజిల్లా రైతులకు విజ్ఞప్తి

ఎలెక్ట్రిక్కు కరెంటు రేట్లను హెచ్. పి. కి రూ 8-00 (ప్రకారం హెచ్చించిన విషయములో కొందరు రైతులు మాత్రం హైకోర్టులో స్టే ఆర్డరు తెచ్చుకొని వున్నారు. యిటువంటి రిట్లు అన్నిటిని ఒకేసారి హైకోర్టువారు విచారించనున్నారు. ఈ నెల 23 వ తేదిన ఎలెక్ట్రిక్కు డిపార్టుమెంటువారు 73-74 సంవత్సరములకు మినిమం గ్యారంటీ త్రోసివేసివుంది. మరల యిప్పుడు డిమాండు నోటీసులు యిచ్చివున్నారు. కాన పై విషయములు చర్చించుకొనుటకుగాను ఈనెల 11 తేది 4 గంటలకు **L. P. Hall** లో మీటింగు జరుగును. గాన రైతుసోదరులు రావలసినదిగా కోరడమైనది.

ఇట్లు,

**ఆర్. యల్. రెడ్డి,**

ప్రెసిడెంటు,

రైతు సంఘం – నెల్లూరు.


ప్రగతి పథంలో మన దేశం

# ఇండ్లు లేనివారికి ఇండ్లు

గ్రామ ప్రాంతాలలోని భూమిహీన కార్మికులకు భూ వసతి కల్పించారు. ఇప్పటికి 32,42,406 ఇండ్ల స్థలాలు పంచి పెట్టారు. 20-సూత్రాల కార్య క్రమంలో ఇంకా చాల ఇండ్ల స్థలాలు కేటాయిస్తారు.

ఇప్పుడు తొమ్మిది సాంఘిక గృహవసతి పథకాలు అమలులో ఉన్నాయి. మంజూరయిన 8.8 లక్షల ఇండ్లలో 6.43 లక్షల ఇండ్ల నిర్మాణం పూర్తయింది.

దృఢ సంకల్పంతో
కష్టించి పనిచేస్తే
నిలబడ గలుగుతాం



davp 75/453


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot, Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)